# ప్యాకేజీలు ఇచ్చి పార్టీలో చేర్చుకుంటున్నారు..

**ఖమ్మం బీఆర్ఎస అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

ఖమ్మం, నవంబర్ 15: ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల చేసింది ఏమీ లేదని, ఇక్కడ ఓడిపోయి పాలేరు వెళ్లాడు. ఇప్పుడు ఖమ్మం వచ్చాడు. పాలేరులో చెల్లని రూపాయి ఖమ్మంలో చెల్లుతుందా.. అని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరం మమత రోడ్‌లోని లేక్ వ్యూ, విష్ణుప్రియ అపార్ట్‌మెంట్ అధ్వర్యంలో బుధవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో, శ్రీ టౌన్ నందు సీడ్స్, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ నామా నాగేశ్వరరావు, మంత్రి అజయ్‌కుమార్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి కళ్ల ముందు కనపడుతుందని, నగరంలో ప్రజలకు అందిన మౌలిక సదుపాయాలు ప్రజలు గమనించాలన్నారు. ఖమ్మంలో శాండ్ మాఫియా, ల్యాండ్ మాఫియా, గుట్టలు మాయమవుతున్నాయని అంటూ తుమ్మల అసత్య ప్రచారాలు చేస్తున్నాడన్నారు. ప్యాకేజీలు తీసుకొని కొందరు కండువాలు మారుస్తున్నారని, ఇప్పుడు రింగ్ రోడ్డు చేస్తానని అంటున్నాడని, సీఎం కేసీఆర్ మంత్రి పదవి ఇచ్చినప్పుడు ఎందుకు చేయలేకపోయావు అని ప్రశ్నించారు. నాకు పదవి వస్తే ఖమ్మానికి అలంకారం.. తుమ్మలకి పదవి వస్తే ఆయనకు అహంకారం అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచిందని, తద్వారా వ్యవసాయం పండగలా ఉందన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పుల్లఖండం నాగేందర్, మనోహర్, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు చిరుమామిళ్ళ లక్ష్మీనాగేశ్వర రావు, కొత్తపల్లి నీరజ, వల్లభనేని రామారావు, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ సభ్యులు రాంబ్రహ్మం, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, నాగేశ్వరరావు ఉన్నారు.



మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ

రఘునాథపాలెం, నవంబర్15: రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి, మంత్రి అజయ్ కుమార్ జోస్యం చెప్పారు. ఎవరెన్ని కుయుక్తులు, కుట్రలు పన్నినా ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరన్నారు. బుధవారం రఘునాథపాలెం మండలం కోటపాడులో జరిగిన ఎన్నికల ప్రచారంలో మంత్రి మాట్లాడారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనపై ప్రజలు నమ్మకంతో ఉన్నారన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల మండలంలోని ప్రతి ఇంటింటికీ లబ్ది చేకూరిందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాల్సి ఉందన్నారు. ఈ ఎన్నికల్లో మరోమారు ఆదరించి గెలిపిస్తే రఘునాథపాలెం మండలాన్ని జిల్లాకే ఆదర్శం చేస్తానని హామీ ఇచ్చారు. మండలం నుంచే 15 వేల మెజారిటీ చూపించాలని కోరారు. అజ్మీరా వీరూనాయక్, మందడపు నర్సింహారావు, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, మందడపు సుధాకర్, మద్దినేని వెంకటరమణ, వైస్ ఎంపీపీ గుత్తా రవి, మాదంశెట్టి హరిప్రసాద్, నున్నా శ్రీను, పిన్ని కోటేశ్వరరావు, చెరుకూరి ప్రదీప్ పాల్గొన్నారు.

## ఖమ్మం.. నాడు ఎలా ఉంది.. ఇప్పుడు ఎట్లుంది

**మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



రోడ్ షోలో మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 15: ఖమ్మం ఒకప్పుడు ఎట్లుండే.. నేడు అన్ని సదుపాయాలతో అభివృద్ధి చేసిన ఖమ్మం ఇప్పుడు ఎట్లున్నది అని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. బుధవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని 46, 47, 48వ డివిజన్ నందు బీఆర్ఎస్ శ్రేణుల అధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షో ద్వారా పువ్వాడ ప్రజలను కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మహిళలు హారతులు, ఆశీర్వాదాలు, ముస్లిం సోదరులు దత్తిలు కట్టి విజయోత్సవ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ.. ఖమ్మం ప్రజల ఆకాంక్ష మేరకు డివిజన్‌లో కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించామని, కోట్ల రూపాయల నిధులతో రోడ్లు, డ్రైన్ లు వేశామన్నారు. ఖమ్మం నగరంలో 3 పబ్లిక్ టాయిలెట్స్ ఉంటే నేను ఎమ్మెల్యే ఆయినంక 24 పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. తుమ్మల హయాంలో 25 వేల నల్లా కనెక్షన్స్ ఉంటే ఇపుడు 75 వేలకు పెంచామని, నగరంలో ప్రతి అంతర్గత రోడ్లలో సీసీ రోడ్లు వేశామని అన్నారు. ఇవన్నీ మనం సాధించుకున్న ప్రగతికి నిదర్శనమని, మళ్లీ ఇవన్నీ ఇలానే కొనసాగాలంటే కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

### రాపర్తి శరత్‌కు పరామర్శ

ఖమ్మం నగరంలోని 50వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ రాపర్తి శరత్ ప్రమాదవశాత్తు కాలుకు స్వల్ప గాయమై విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ బుధవారం శరత్‌ను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ యువత



బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అజయ్

ఖమ్మం, నవంబర్ 15: ఖమ్మం నగరంలోని 40వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. టౌన్ జనరల్ సెక్రెటరీ ఇస్హాక్ అధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో బుధవారం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో చంటి, యాసిన్, ఇమ్రాన్, హఫీజ్ , షోయబ్, గోపి, బుడే, మౌబుబ్ పాషా, ఘని, అఫాక్, షకీల్, అధిల్, యాసిన్ పాషా, ఇమ్రాన్‌తో పాటు 30 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్ అమృతమ్మ, ఖమర్, షౌకత్ అలీ, మెహబూబ్ అలీ, షంశుద్దిన్, యాసిన్ ఉన్నారు.

**పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన పువ్వాడ**

ఖమ్మం, నవంబర్ 15: ఖమ్మం నగరంలోని 37వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ ఖమ్మం అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జామా మాజిద్ సదర్ అజీజ్, వినోద్ లహోటి ముత్తయ్య, మల్లికార్జున్‌తో పాటు ముస్లిం కుటుంబాలు పువ్వాడ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ పువ్వాడ అజయ్‌కుమార్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖమర్, మాజీ కార్పొరేటర్ షౌకత్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, గార్లపాటి సంతోశ్, మెహబూబ్ అలీ, టౌసిఫ్, శంశుద్దిన్, కఫీల్, వినయ్, ఉస్మాన్ ఉన్నారు.

# అప్రమత్తతతో విధులు నిర్వహించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, నవంబర్ 15: ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయని, విధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వెబ్ కాస్టింగ్, ఓటరు స్లిప్పుల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాకు ఎన్నికల సాధారణ, వ్యయ, పోలీస్ పరిశీలకులు చేరుకున్నారని, వారు పర్యవేక్షణ చేపడుతున్నారని, నివేదికల సమర్పణ ఎప్పటికప్పుడు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రంగా భావించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ లెవల్ ఏజెంట్ల జాబితా పార్టీల నుంచి తీసుకోవాలన్నారు. ఒకే లొకేషన్‌లో ఎక్కువ పోలింగ్ కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో మహిళా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జడ్పీ సీఈవో అప్పారావు, ఎస్ఈ చంద్రమౌళి, సీపీఓ ఏ. శ్రీనివాస్, టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ సురేందర్, డీఆర్డీవో విద్యాచందన, డీఈవో సోమశేఖరశర్మ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, మిషన్ భగీరథ ఎస్ఈ సదాశివకుమార్, స్వీప్ నోడల్ అధికారి కె.శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల పర్యవేక్షకుడు రాంబాబు, కలెక్టరేట్ పర్యవేక్షకుడు మదన్‌గోపాల్, మీనన్, సత్యనారాయణ, రంజిత్ పాల్గొన్నారు.

## 'తుమ్మల' మాటలు నమ్మి మోసపోవద్దు



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రఘునాథపాలెం, నవంబర్ 21: తుమ్మల చేయని అభివృద్ధిని చేసినట్లు అబద్ధపు మాటలతో ప్రజలను మోసగిస్తున్నాడని, ఆయన మాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. తుమ్మల మోసపు మాటలను నమ్మి అభివృద్ధికి ఆటంకం కలిగించుకోవద్దని హితవు పలికారు. బుధవారం ఖమ్మం అర్బన్ పరిధి, రఘునాథపాలెం మండలంలోని అన్ని ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ అభివృద్ధి కోసం పరితపించే నాయకులు అజయ్‌కుమార్ అని కొనియాడారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చిపోయే నాయకులను నమ్మి మోసపోవద్దన్నారు. 2వ డివిజన్‌లో నర్రా యల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో షేక్ మధార్, కొత్రాల ఉపేంద్రాచారి పాల్గొన్నారు. 3వ డివిజన్‌లో డివిజన్ నాయకులు కొణకంచి వరప్రసాద్, కాత్రాల శ్రీరాములు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

PLOT FOR SALE



★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.

KMM-NT-320527

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ



నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616